క్లుప్తంగా

కాందీశీకుల భూములను పరిరక్షించాలని వినతి

భువనగిరిటౌన్ : చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో గల కాందీశీకుల భూమిని పరిరక్షించాలని కోరుతూ వైఎస్సార్ టీపీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహర్ మాట్లాడుతూ దాదాపు 400 ఎకరాల కాందీశికుల భూములను ఆక్రమించుకోవడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమం లో నాయకులు సాయి నివాస్, వాహేద్, రాకేష్, లతీఫ్, నర్సింహా, వసీమ్ పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

వలిగొండ : లారీ ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన వలిగొండ మండల కేంద్రంలోని మూసీ వంతెన సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లాకు చెందిన కుంచెర్ల అంజయ్య (58) కుటుంబంతో రెండేళ్లుగా వలిగొండలో నివావాసం ఉంటున్నాడు. తాపీమేస్త్రీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సోమవారం వలిగొండ నుంచి బైక్‌పై నాగారం వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతనిని వెంటనే హైదరాబాద్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు.

భర్త కనిపించడం లేదని భార్య ఫిర్యాదు

తుర్కపల్లి: తన భర్త కనిపించడం లేదని భార్య పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన గుంటి పాండు వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 6న ఉదయం 8 గంటలకు వ్యవసాయ బావి వద్దకు వెళ్లి వస్తానని భార్య మల్లమ్మకు చెప్పి వెళ్లాడు. తిరిగి సాయంత్రం వరకు రాక పోవడంతో మల్లమ్మ భర్త జాడ కోసం, బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికిన జాడ దొరకలేదు. సోమవారం తన భర్త కనబడడం లేదని పోలీస్‌స్టేషన్‌లో మల్లమ్మ ఫిర్యాదు చేసింది, కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ. రాఘవేందర్ గౌడ్ తెలిపారు.

యువతి అదృశ్యం

బొమ్మలరామారం : మండలంలోని కాండ్లకుంట తండాకు చెందిన లావద్యా మహేశ్వరి సోమవారం అదృశ్యమైనట్లు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. కాండ్లకుంట తండాకు చెందిన లావుడ్య మాలు కుమార్తె లావద్యా మహేశ్వరికి తుర్కపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తితో 3 నెలల క్రితం వివాహం జరిపించారు. తనకు ఆరోగ్యం బాగలేదు అనే కారణంతో రెండు రోజుల క్రితం మహేశ్వరి కాండ్లకుంట తండాకు వచ్చింది. సోమవారం చీకటిమామిడి గ్రామంలో ఐబ్రోస్ చేయించుకుంటానని ఇంట్లో వారికి చెప్పి వెళ్లింది. సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పెట్టాలి

సంస్థాన్ నారాయణపురం: మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పెట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు జీ.శ్రీనివాస్‌చారీ, పార్టీ మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, పిట్ట రాములు, చింతకాయల నర్సింహ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

వలిగొండ : కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పంజాల రామాంజనేయులు గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని ఆరూరులో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా బుర్ర నర్సింహ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పాశం సత్తిరెడ్డి, పోత్నక్ ప్రమోద్ కుమార్, కసుబ శ్రీనివాసరావు, బడుగు సత్యనారాయణ, యుగంధర్ రెడ్డి, అనంత రెడ్డి, గుండు దానయ్య పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

భువనగిరిటౌన్ : మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన వంట కార్మికులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సామల శోభన్ బాబు, ముంతాజ్ బేగం, వసంత, బుచ్చమ్మ, సంధ్య, లక్ష్మీ, నిర్మల, వాణి, అండాలు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మోటకొండూర్: మండలంలోని మాటూర్ మధిర గ్రామాలుగా ఉన్న చాకంపల్లి, పెద్దబావి గ్రామాలను పంచాయతీ ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం పెద్దబావి గ్రామస్తులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ ఇల్లందుల మల్లేష్‌గౌడ్, పోతిరెడ్డి స్కైలాబ్‌రెడ్డి, వాకిటి జగదీశ్‌రెడ్డి, ఆకుల స్వామి, మాధవరెడ్డి, మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక, టుంగుటూరు, మందనపల్లి గ్రామాల్లో సోమవారం చేనేత కళాకారులు, పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ఆ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ చింతకింది మురళి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, బాలస్వామి, ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, చేనేత సహకార సంఘం కార్యదర్శి ఎలుగందుల రామరుషి, మల్లేషం, సోమయ్య,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు ప్రభుత్వం పని కల్పించాలన్నారు. అనంతరం పలువురు చేనేత కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు ఎలగందుల మహేష్, నాయకులు రచ్చ గోవర్దన్, నోముల యాదగిరి, సుల్తాన్ పురుషోత్తం, అంబటి రాజయ్య, వంగ శ్రీనువాస్, గుర్రం నర్సింహ, బిర్రు శ్రీను, సుల్తాన్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘం అధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని దొంత శంకరయ్య మగ్గం షెడ్డులో చేనేత వృత్తిపై ఆధారపడి నివసిస్తున్న కార్మికులను శాలువాలతో సన్మానించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తొటం నరహరి, దొంత శంకరయ్య, గంజి నారాయణ, సాయిని యాదగిరి, ఐటిపాముల ప్రభాకర్, మిరియాల శ్రీనివాస్, రచ్చ సంతోష్ కుమార్, ఎక్కలదేవి శ్రీనివాస్, గంజి ఉపేందర్, దొంత శ్యామ్, కిరణ్, బొడ ఈశ్వర్, పిస్క సంతోష్, చేనేత కార్మికులు పాపని లక్ష్మయ్య, శేకర్, కిరణ్, లక్ష్మి, లావణ్య పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చేనేత సంఘం నాయకులు

చేనేత కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ

చౌటుప్పల్ : మండల పరిధిలోని నేలపట్ల గ్రామంలోని చేనేత కుటుంబాలకు సోమవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌కు చెందిన వంగల మధుసూదన్, పద్మలు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తడక పారిజాత, తడక మోహన్, కందగట్ల బాలరాజు ఉన్నారు.

చేనేత రంగ సమస్యలు పరిష్కరించాలని వినతి

చేనేత రంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీసీసీబీ మాజీ డైరెక్టర్, నేలపట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి శ్రీనివాస్ సోమవారం హైదరాబాద్‌లో జరిగిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట సీత వెంకటేశం, విద్యాసాగర్, కందగట్ల భిక్షపతి, పిల్లలమర్రి సాయికుమార్, సాయిమాదిరెడ్డి, గోశిక రవి, దోర్నాల సత్తిబాబు, తదితరులు ఉన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు నూలు దండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడు రచ్చ యాదగిరి, ప్రధానకార్యదర్శి కైరంకొండ నాగభూషణం, సూరపల్లి యాదగిరి, పెండెం లక్ష్మీనారాయణ, వనం భిక్షపతి, కైరంకొండ నందు, మహేశ్వరం అశోక్, బడుగు రఘు, బొంత సత్తయ్య, వనం శంకరయ్య, కొంగరి నర్సింహ, రవి పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : చేనేత కార్మికులను సన్మానిస్తున్న అసోసియేషన్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో సోమవారం జాతీ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చేనేత జెండావిష్కరణ చేసిన అనంతరం ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చేనేత టై అండ్ డై అసోసియేషన్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐదుగురు చేనేత కార్మికులను శాలువా కప్పి, మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హైద్రాబాద్‌లోని వీవర్ సర్వీస్‌సెంటర్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహించి మోదీ లైవ్ ప్రసంగాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో వీవర్‌సర్వీస్‌సెంటర్ టెక్నికల్ సూపరిండెంట్ పవన్ కుమార్, చేనేత టై అండ్ డై అసోసియేషన్‌అధ్యక్షుడు తడక రమేశ్, కర్నాటి ధనుంజయ్య, శివకుమార్, భారత లవకుమార్, భోగ విష్ణు, కర్నాటి నర్సింహ, ముస్కూరి నర్సింహ, డైరక్టర్లు గంజి బాలరాజు, సీత లక్ష్మణ్, గుండు ఉప్పలయ్య, సీత భవానీశంకర్, రాంనర్సింహ, రాము, పాలాది యాదగిరి, చిక్క కృష్ణ, గంజి బస్వలింగం, భారత హరిశంకర్, యుగేందర్, బిట్ల గణేశ్ పాల్గొన్నారు.

మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం

యాదగిరిగుట్ట: మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బొమ్మలరామారం మండలం యావాపూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మాడవత్ లింగంనాయక్, సీనియర్ నాయకులు మంజు, బీజేపీ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు పానుగోతు పాండు నాయక్‌లతో పాటు 150 మంది సోమవారం గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ ధీరావత్ శ్రీనునాయక్, ఎంపీటీసీ మడిగే నర్సింహులు, గ్రామశాఖ అధ్యక్షుడు మడోతు సూర్యనాయక్, మాజీ ఎంపీటీసీ శంకర్‌నాయక్, నర్సింహులు నాయక్, శ్రీను, మరళి నాయక్ తదితరులున్నారు.



కండువా కప్పుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

గుండాల : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన ఎండీ బాబు సోమవారం డీసీసీబీ డైరెక్టర్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఎం.రామకృష్ణారెడ్డి, బొంగు శ్రీశైలం, మల్లేష్, పరశురాములు, మహేష్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి



తుర్కపల్లి : సైకిల్‌యాత్రలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్రు అనిల్, వనం రాజు అన్నారు. ఎస్ఎఫ్ఐ సమర భేరి సైకిల్ యాత్రలో భాగంగా సోమవారం మండలంలోని చీకటిమామిడిలోని గురుకుల పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో ర్యాకల శ్రీశైలం, రాజు,శివ, నాగరాజు,జలేందర్,ఉదయ్, రామోజి, రాజేష్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

తుర్కపల్లి: గిరిజన ప్రాంతమైన మండల కేంద్రంలో జూనియర్ కళాశాలను మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్, కార్యదర్శి వనం రాజు డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ కోసం చేపట్టిన సమరభేరి సైకిల్ యాత్ర సోమవారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో రాజునాయక్, శివ, నరేశ్, నాగరాజు, జలంధర్, ఉదయ్, రమణ, సాయి, ఉదయ్, శివ, రాజేశ్, ఆకాశ్, వంశీ, నరేశ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి సైకిల్‌యాత్ర సోమవారం సాయంత్రం పోచంపల్లికి చేరుకుంది. యాత్రకు ఎస్ఎఫ్ఐ కన్వీనర్ గంగదేవి సాయి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మంచాల మధు, శివ, రాజు,వేముల నాగరాజు, జలేందర్, పరమేశ్, సాయి, పరమేశ్ పాల్గొన్నారు.

బీబీనగర్: నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేయాలని ఎస్ఎఫ్ఐ అఖిల భారత కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపడుతున్న సైకిల్ యాత్ర సోమవారం బీబీనగర్ చేరుకుంది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, శివ, నాగరాజు, రమణ, ఉదయ్, స్వామి పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్‌కు నివాళి

భువనగిరి : ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సంతాపం తెలుపుతూ భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బార్ అసోసియేషన్ ఆవరణలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, న్యాయవాదులు గజ్జల రవీందర్‌రెడ్డి, కేశవరెడ్డి, నర్సింహ యాదవ్, నర్సిరెడ్డి, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతికి సంతాపంగా భువనగిరి ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని బాబు జగజ్జీవన్ రాం చౌరస్తా వద్ద ఆయన చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముస్లిం జేఏసీ నాయకులు ఆబేద్ అలీ, మహ్మద్ అతహార్, హమీద్ పాషా, ఇంతియాజ్, జావిద్ ఖాద్రి, ఇబ్రహీం, ఇస్తియాక్, రషీద్, ఇసాక్, వాహేద్, తాజీర్, నసీర్, హైదర్, షోయబ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరుశరాములు, జానమ్మ, ప్రవీణ్, రాంనర్సయ్య లింగం, కిష్టయ్య, రాజారెడ్డి, సరళ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సంతాపంగా సోమవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశ్, సీత శ్రవన్, కిరణ్, యాదగిరి, జహంగీర్, వంగూరి పెంటయ్య పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలో బహుజన ప్రజాశక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్, ముసునూరి యాదగిరి, బైరు రామాంజనేయులు, రాజు, బాలనర్సింహ, శివ, బాలరాజు, దానయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

రాజాపేట : గద్దర్ పేరిట స్మారక స్థూపం ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు జూకంటి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఊట్కూరి అశోక్ గౌడ్, నెమిల మహేందర్ గౌడ్, చిగుళ్ల లింగం, గుంటి మధుసూదన్‌రెడ్డి, బెడిదె వీరేశం, జశ్వంత్, రాములు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రజా యుద్ధనౌక, గాయకుడు గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సిద్దులు, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, బుగ్గ సత్తయ్య, నర్సయ్య, రేగు శ్రీశైలం, భూమండ్ల శ్రీనివాస్, భూమండ్ల అశోక్, బచ్చ శ్రీశైలం, నక్కిర్త భీమార్జున్, మధు, బాల్ద వెంకటయ్య, రవీందర్, అశోక్ పాల్గొన్నారు.



భువనగిరి : గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జన్నాయికోడె నగేష్, సర్పంచ్ దయ్యాల రాజు, మల్లేశం గౌడ్, ఉప్పలయ్య, హన్మంతు గౌడ్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని బస్టాండు వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నాయకుడు కత్తుల పరమేష్, కృష్ణారెడ్డి, ఆంజనేయులు, బాబు, లింగస్వామి, సుదర్శన్, శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో సోమవారం అంబేద్కర్ యువజన సంఘం , వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈర్లపల్లి మల్లయ్య, న్యాయవాది సుక్క శ్రవన్, ఎంపీటీసీ ఎండీ రెహాన్, గోదాసు పృథ్వీరాజ్, గొలుసుల ప్రసాద్, నల్ల స్వామి, రాజు, కందుల హన్మంత్, మేడి సంతోష్‌కుమార్, గూని రాజు చెన్ని సతీష్, శ్రీరాములు, మల్లేశం పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ప్రజా యుద్ధ నౌక గద్దర్ మృతికి సంతాపం తెలుపుతూ అఖిల పక్ష నాయకులు సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కట్ట గాలిబ్ రోషన్, బచ్చనగోని గాలయ్య, ఏపూరి సతీష్, దుబ్బాక భాస్కర్, మందుగుల బాలకృష్ణ, సూరపల్లి శివాజీ పాల్గొన్నారు.

గద్దర్ మృతి విప్లవోద్యమానికి తీరని లోటు

మోత్కూరు : ప్రజా యుద్ధ నౌక గద్దర్ మృతి విప్లవోద్యమానికి తీరని లోటని సాహితి సంస్థ అధ్యక్షులు దేవినేని అరవిందరాయుడు అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన సంతాప కార్యక్రమంలో గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా భారతి ప్రధాన కార్యదర్శి గుమిడెల్లి వెంకన్న, వెంకటేశ్వర్లు, బొల్ల హనుమంతు, కాంబోజు మహేందర్, రాంప్రసాద్, బయ్యని రాజు, ఉప్పలయ్య, యాకస్వామి, వెంకటేశ్వర్లు, యాకేష్, మనోహర్ పాల్గొన్నారు.

తెగిన గండి చెరువు రింగ్ కట్ట

- నీట మునిగిన పంట చేలు
- తూము గేటు మూసి నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేసిన అధికారులు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని గండి చెరువులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రింగ్ కట్ట సోమవారం మధ్యాహ్నం తెగిపోయింది. ఇటీవల కురిసిన వర్షాలతో పాటు కాళేశ్వరం జలాలు అధికంగా రావడంతో గండి చెరువులోకి చేరాయి. దీంతో మైనర్ బ్రిడ్జి కమ్ అలుగుకు నీళ్ల వెళ్లకుండా ఆపేందుకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రింగ్ కట్ట ఒక వైపు కోతకు గురైంది. నిండు కుండలా ఉన్న చెరువు ఒక్కసారిగా కట్ట తెగిపోవడంతో నీళ్లు భారీగా కాల్వ ద్వారా యాదగిరిపల్లి వైపు వెళ్లాయి. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ డీఈఈ బాలకృష్ణ, ఏఈ అశోక్ ఆనంద్, ఆర్ అండ్ బీ అధికారులు వెంకటేశ్వర్‌రావు, బిల్యా నాయక్‌లు అక్కడి చేరుకున్నారు. వెంటనే సిబ్బందిని పిలిపించి నీటి ప్రవాహాన్ని ఆపేందుకు తూము గేట్‌ను బంద్ చేయించారు.

నీట మునిగిన పంటలు..

గండి చెరువు రింగ్ కట్ట తెగిపోవడంతో నీటి ప్రవాహానికి యాదగిరిపల్లిలోని పంటలు నీట మునిగాయి. అంతే కాకుండా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద యాదగిరిగుట్ట నుంచి రాజాపేట, వంగపల్లికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా మునిగిపోవడంతో వాహనాలు నిలిచిపోయాయి. సుమారు గంట సమయం నీళ్ల భారీగా ప్రవహించాయి. దీంతో వాహనదారులు రింగ్ రోడ్డు మీదుగా తిరిగి వెళ్లారు. ఇటీవలనే కురిసిన వర్షానికి పంటలు మునిగిపోయి, ఇప్పుడిప్పుడే తిరిగి నాట్లు వేసుకున్న రైతులు, మరో సారి నష్టం వాటిల్లడంతో లబోదిబోమంటూ ఆవేదన చెందుతున్నారు.



తెగిపోయిన గండి చెరువులోని తాత్కాలిక రింగ్ కట్ట

అసత్య ఆరోపణలు మానుకోవాలి

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి కుటుంబం మచ్చ లేని కుటుంబం అని వారిపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మొరిపిరాల సర్పంచ్ సామ తిరుమలరెడ్డి, దళితబంధు లబ్ధిదారులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, రమేష్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి, ఉప్పలయ్య యాదవ్, వెంకటేషం, కోరె భిక్షపతి, భాను పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : దళితబంధు పథకంలో అవకతవకలకు పాల్పొడ్డారని ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిపై చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కొనపురం నాగరాజు అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పరుశరాములు, వెంకటేష్, కృష్ణ, బాబు, సిద్దులు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన



రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

తుర్కపల్లి: మండలంలోని గోపాల్ పురం – కరకపట్ల గ్రామాల మధ్య అధ్వానంగా తయారైన రోడ్డుపై సోమవారం స్థానిక ప్రజలు, నాయకులు వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడు తలారి అశోక్, దీరావత్ రాజేష్ నాయక్, శ్రవీన్ రాధా కృష్ణ నరేందర్ ప్రవీణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ శోభాయాత్రలో ఇబ్బందులు లేకుండా చూడాలి

భువనగిరి : గణేష్ శోభాయాత్రలో అటంకాలు లేకుండా చర్య తీసుకోవాలని భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు పట్నం కపిల్ అన్నారు. గణేష్ ఉత్సవ సమితి సభ్యులు సోమవారం విద్యుత్ అధికారులతో కలిసి పెద్ద చెరువు వద్ద విద్యుత్ స్తంభాలు, వైర్లను పరిశీలించారు. కార్యక్రమంలో విద్యుత్ జేఈ అనంతరెడ్డి, ఏఈ రవీందర్, ఉత్సవ సమితి సభ్యులు దేవరకొండ నర్సింహ్మాచారి. కానుకుంట్ల రమేష్, గొలికారి కిషన్, రాళ్లబండి కృష్ణాచారి, నాగేందర్, శివలింగం, భరత్, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం వెలవెల!



అధికారులు రాకపోవడంతో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

ఆలేరురూరల్ : ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం అధికారులు అందుబాటులో లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన వారు ఇబ్బందులకు గురయ్యారు. తహసీల్దార్ రామకృష్ణ సబ్‌కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్లగా డిప్యూటీ తహసీల్దార్ బాధ్యతలు చూస్తున్నారు.ఆయన ఆఫీస్ పనిపై వెళ్లారు. ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్‌ను పది రోజుల క్రితం హైదరాబాద్‌లో మల్కాజిగిరికి డిప్యూటేషన్‌పై పంపారు. కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్, వీఆర్ఏలు మాత్రమే ఉన్నారు. అయితే రిజిస్టర్‌లో మాత్రం అటెండర్ కిష్టయ్య ఒక్కడి సంతకం మాత్రమే ఉంది. భూములు రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్కింగ్ చేసుకున్న వారు, కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

భువనగిరిటౌన్ : వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం వైద్య ఆరో గ్య శాఖ లో కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్న సిబ్బందితో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడ భాగ్య, ధనమ్మ, నీలమ్మ, కవిత, నిర్మల, మమత, మాధవి, జయశ్రీ, నాగజ్యోతి, జానకి పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

సాక్షి నెట్‌వర్క్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు రోడ్లపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. సమ్మెకు పలువురు నాయకులు మద్దతు తెలిపారు.



భువనగిరి : జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న పంచాయతీ కార్మికులు



మోత్కూరు : సమ్మెలో పాల్గొన్న గ్రామ పంచాయతీ కార్మికులు



యాదగిరిగుట్ట : రాస్తారోకో చేస్తున్న పంచాయతీ కార్మికులు, నాయకులు

సంక్షిప్త సమాచారం

డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని అక్షర స్కూల్ పక్కన నివాస గృహాల మధ్య డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్ కోరారు. సోమవారం ఎస్సీ కాలనీలో అక్షర స్కూల్ పక్కన నివాసం ఉండే వారి ఇళ్లను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మందుల లింగయ్య, కూరెళ్ల రమేష్, మైసమ్మ, అవిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాంచీ ఐఐఎంకి గురుకుల విద్యార్థి ఎంపిక

సంస్థాన్ నారాయణపురం: సర్వేల్ గురుకుల కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థి నిఖిల్ జాతీయ స్థాయిలో ఐపీఎంఏటీలో ఉత్తీర్ణత సాధించి రాంచి ఐఐఎంలో టిగ్రేటెడ్ కోర్సుకు ఎంపికయ్యాడు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సతీష్‌కుమార్ సోమవారం నిఖిల్‌ను అభినందించారు.

ఈవీఎం మిషన్లపై అవగాహన

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని మహ్మదాబాద్ గ్రామంలో సోమవారం ఈవీఎం మిషన్లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం యాదయ్య పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ పరిశీలన

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం- లక్ష్మీదేవిగూడెం శివారులో గండి పడిన బునాదిగాని కాల్వను సోమవారం ఎంపీపీ సుధాకర్‌గౌడ్ పరిశీలించారు. ఆయన వెంట ఇరిగేషన్ ఈఈ వేణు గోపాల్, డీఈ లావణ్య, ఏఈ కిరణ్మయి ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇట్టగోని మురళి, ఉపాధ్యక్షుడిగా తూర్పాటి వెంకటేశం, క్లైం యాదగిరి, ప్రధానకార్యదర్శిగా బండి ముత్యం, కార్యదర్శిగా పస్తం నర్సింహ, కోశాధికారిగా క్లైం యాదగిరి, ప్రచార కార్యదర్శిగా రావుల రాహుల్, గౌరవ అధ్యక్షుడిగా మాదాని గోపాల్, సభ్యులుగా నాగేందర్, నర్సింగరావు, బ్రహ్మయ్య, భాస్కర్, కిరణ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మున్సిపల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ గౌడ్, బోయ దేవేందర్ పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు సన్మానం

మోత్కూరు : యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డిని సోమవారం ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేష్ కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బర్రె సుదర్శన్, సురపంగి శివలింగం, రాజా నాయక్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు..

అడ్డగూడూరు : మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన గిరిరావును సోమవారం మండల డీలర్ల సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు గంగేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, సైదయ్య, సువర్ణ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన రామన్నపేట సీనియర్ ఎలక్ట్రీషియన్ ఎండీ మహ్మద్‌అలీ కుటుంబానికి స్థానిక ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రూ.30వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఏటెల్లి శ్రీనివాస్, ఎండీ యూసుఫ్, జావిద్, లింగారావు, ఎండీ జమీరుద్దిన్, ఖదీర్‌పాష, అబ్దుల్ వహీద్, మహ్మద్ సోహెల్, కసిరెడ్డి ఇంద్రారెడ్డి, శివ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని విశ్వకర్మ కాలనీలో నివాసం ఉంటున్న పెరికేటి నగేష్‌చారి కుటుంబానికి ఆ కాలనీవాసులు సోమవారం రూ. 53వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఉష్కాగుల శ్రీనివాస్, ఊడుగు కృష్ణ, ప్రమోద్, పుల్లాచారి, వేణు, లింగస్వామి, చిన్న వెంకటేశం, శ్రీను, సత్యనారాయణ పాల్గొన్నారు.

ట్రినిటీ విద్యార్థులకు అభినందన

చౌటుప్పల్ : హైదరాబాద్‌లోని మన్నెగూడలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్ విద్యార్థులు పాలొని చేనేత వస్త్రధారణలో ప్రదర్శనలు నిర్వహించి అలరించారు. విద్యార్థులు నీరజ, చైత్ర, సాత్విక్, శ్రీగణేష్, సిద్దార్థలకు మంత్రి కేటీరామారావు బహుమతులు అందజేశారు. ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభా కర్‌రెడ్డితో కలిసి పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవీబీ కృష్ణారావ, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు విద్యార్థులను అభినందించారు.

పుస్తకాలు బహూకరణ

మోత్కూరు : మోత్కూరు జెడ్పీహెచ్ఎస్ 1988–1989 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాల గ్రంథాలయానికి అల్మారా, పుస్తకాలు బహూకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్, పూర్వ విద్యార్థులు బండ నర్సిరెడ్డి, పులిపాటి రమేష్, పోచం సోమయ్య, కొయ్యలకారి నరేందర్, బయ్యని రాజు, ఎడ్ల శ్రీను, పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

ఆత్మకూరు(ఎం): పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో మోత్కూరు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీవాణి, ధనమ్మ, వరమ్మ, జానకి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణంలోని అంగన్‌వాడీ సెంటర్ 2లో సోమవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జె.జంగమ్మ, అనురాధ, శోభారాణి పాల్గొన్నారు.